ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను రద్దు చేసి, ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తెలిపారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజధాని సువాలో ఫిజీ దేశాధ్యక్షునితోనూ, ప్రధాన మంత్రితోనూ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.
3. తమిళనాడులోని సులార్‌లో మన దేశం మొట్ట మొదటి బహుళ దేశ సైనిక విన్యాసాలు 'తరంగ్ శక్తి 2024' ను ఈరోజు నుండి నిర్వహిస్తుంది. ఈ విన్యాసాలలో దాదాపు 30 దేశాలు పాల్గొంటాయి.
4. అసోంలోని గౌహతిలో నిన్న సాయంత్రం భారీ వర్షం, వరదల కారణంగా సాధారణ జనజీవనం స్తంభించింది. గౌహతిలోని పలు ప్రాంతాలు భారీగా జలమయమయ్యాయి.

----------

**BANGLADESH SITUATION**

బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను రద్దు చేసి, ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తెలిపారు. త్రివిధ దళాల అధిపతి సమక్షంలో ఢాకాలోని బంగాభవన్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయం చెప్పారు. ప్రస్తుతం ఉన్న అరాచక పరిస్థితిని చక్కదిద్దేందుకు సైన్యం కూడా చర్యలు తీసుకుంటుందని దేశాధ్యక్షుడు తెలిపారు. పలు కేసుల్లో దోషిగా తేలి గృహనిర్బంధంలో ఉన్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్, మాజీ

ప్రధానమంత్రి ఖలీదా జియాను విడుదల చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. దేశంలో కొనసాగుతున్న నిరసనల సందర్భంగా అరెస్టు చేసిన విద్యార్థులందరినీ విడుదల చేయాలని అధ్యక్షుడు షహబుద్దీన్ ఆదేశించారు.

ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి నిన్న సైనిక విమానంలో దేశం విడిచిపెట్టివెళ్లారు. పరిస్థితిని చక్కదిద్దడానికి  సైన్యం రంగంలోకి దిగింది. సైన్యాధిపతి వాకర్-ఉజ్-జమాన్ త్వరలో విద్యార్థులు , ఉపాధ్యాయుల ప్రతినిధులతో సమావేశమవుతారని ఆర్మీ మీడియా విభాగం ప్రజా సంబంధాల అంతర్ సేవల విభాగం ISPR ఒక ప్రకటనలో తెలిపింది. అన్ని ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, కర్మాగారాలు, పాఠశాలలు, కళాశాలలు, మదర్సాలు, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని విద్యాసంస్థలను ఈరోజు తిరిగి తెరుస్తున్నట్లు  జనరల్ జమాన్ తెలిపారు.

\- ఎన్ ఎస్ డి

**INDIA BANGLADESH**

బంగ్లాదేశ్ లో  ఢాకాకు వెళ్ళే తమ విమానాలను ఎయిరిండియా తక్షణమే నిలిపివేసింది. ఆ దేశంలోని కల్లోల  పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. ఢాకాకు వెళ్ళేందుకు, తిరిగి వచ్చేందుకు ఖరారైన బుకింగ్‌ల విషయంలో ప్రయాణీకులకు రీషెడ్యూలింగ్, క్యాన్సిలేషన్ ఛార్జీలపై ఒకసారి వర్తించే మాఫీని అమలు చేయనున్నట్లు ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ప్రయాణీకులు మరింత సమాచారం కోసం ఎయిర్ ఇండియా ఫోన్ నంబర్లు 011-69329333 / 011-69329999కి కాల్ చేసి సంప్రదించవచ్చు. కాగా  బంగ్లాదేశ్‌లో  తలెత్తిన నిరసనలు, అల్లర్ల పరిస్థితుల దృష్ట్యా, భారత సరిహద్దు దళం, BSF, నిన్న ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దులో పరిస్థితి సాధారణంగా ఉందని తెలియచేసింది. BSF డైరెక్టర్ జనరల్ ఇప్పటికే తూర్పు కమాండ్‌లో విధులు నిర్వహిస్తున్నారని BSF అధికారిక వర్గాలు తెలిపాయి. ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దులో అనూహ్య పరిస్థితి ఎదురైతే  ఎదుర్కోవటానికి సంసిద్ధంగా ఉన్నామని, భారతీయ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

**REV. PREZ – FIJI**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజధాని సువాలో ఫిజీ దేశాధ్యక్షుడు రతు విలియమ్ మైవలిలీ కటోని వెరేతో, ప్రధాన మంత్రి సితివేణి రబుకాతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. ఫిజీలో రెండు రోజుల పర్యటన సందర్భంగా, రాష్ట్రపతి ముర్ము ఈ ఉదయం 11 గంటలకు ఫిజియన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య చారిత్రాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ సాయంత్రం సువాలోని మహాత్మా గాంధీ హైస్కూల్‌లో భారతీయ ప్రవాసులతో సమావేశమై ప్రసంగిస్తారు. గత రాత్రి ఫిజీ రాజధాని సువాకు రాష్ట్రపతి చేరుకోగా, ఆ దేశ ప్రధానమంత్రి  సీతివేణి రబుక రాష్ట్రపతికి స్వాగతం పలికారు.  ముర్ముకు సైనిక వందనం సమర్పించారు.

ఫిజీ పర్యటన తర్వాత, న్యూజిలాండ్ గవర్నర్ జనరల్ సిండి కిరో ఆహ్వానం మేరకు రాష్ట్రపతి ముర్ము ఆగస్టు 7 నుండి 9 వరకు  ఆ దేశంలో పర్యటిస్తారు. న్యూజిలాండ్‌లోని గవర్నర్ జనరల్ కిరోతోనూ, ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. , అలాగే విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. ప్రవాస భారతీయ సమాజంతో సంభాషిస్తారు. తన పర్యటన చివరి దశలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆగస్టు 10న తైమూర్-లెస్టేకు వెళతారు. తైమూర్-లెస్టే అధ్యక్షుడు జోస్ రామోస్-హోర్టా, ప్రధానమంత్రి క్సానానా గుస్మావోతో సమావేశం అవుతారు.

- ఎస్ ఎస్ డి

**IAF- TARANG SHAKTI**

తమిళనాడులోని సులూర్‌లో మన దేశం మొదటి బహుళ దేశాల సైనిక విన్యాసాలు 'తరంగ్ శక్తి 2024' ను ఈరోజు నుండి నిర్వహిస్తుంది. ఈ విన్యాసాలలో దాదాపు 30 దేశాలు పాల్గొంటాయి. 30 దేశాలలో పది దేశాలు తమ యుద్ధ విమానాలతో ఈ విన్యాసాల్లో పాల్గొంటాయి. ఈ విన్యాసాలు రెండు దశల్లో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలో వైమానిక సిబ్బంది ఉప ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ..

తొలి దశ విన్యాసాలు ఈరోజు నుంచి ఆగస్టు 14 వరకు తమిళనాడులోని సులార్‌లో, రెండో దశ విన్యాసాలు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 14 వరకు జరుగుతాయని తెలిపారు. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, స్పెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, సింగపూర్‌తో సహా 10 దేశాలు తమ సైనిక విమానాలతో ఈ విన్యాసాలలో పాల్గొంటాయని, 18 దేశాలు పరిశీలకులుగా హాజరవుతాయని ఆయన తెలిపారు.

- ఎన్ ఎస్ డి

**ASSAM-FLOODS**

అస్సోంలోని గౌహతిలో నిన్న సాయంత్రం భారీ వర్షం, వరదల కారణంగా సాధారణ జనజీవనం స్తంభించింది. గౌహతిలోని పలు ప్రాంతాలు భారీగా జలమయమయ్యాయి. నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విపరీతంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆకస్మిక వరదల దృష్ట్యా, గౌహతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లతో సహా అన్ని విద్యాసంస్థలు ఈరోజు మూసివేశారు.

- ఎన్ ఎస్ డి

**PM – ELECTRONICAS**

దేశ ఎగుమతుల్లో మొదటి మూడు స్థానాల్లో భారతదేశ ఎలక్ట్రానిక్ ఎగుమతులు కూడా ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ - సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ను ఉటంకిస్తూ మోదీ - ఎలక్ట్రానిక్స్ లో వినూత్నమైన యువశక్తి ద్వారా భారతదేశ నైపుణ్యం మరింత పుంజుకుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పురోగతిని కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

**KARNATAKA-CM**

కర్నాటకలోని బెళగావిలో వర్షాలు, వరదలకు గురైన బాధితులకు  ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు 1.2 లక్షల రూపాయల నష్టపరిహారం అందచేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. బెళగావిలో నిన్న ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని అన్నారు. రోడ్లు, బ్రిడ్జిల మరమ్మతులకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను సరిచేయిస్తామన్నారు. ఈ వారంలో మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న రాష్ట్ర ఉత్తర ప్రాంతంలో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దీంతో రెవెన్యూ, విపత్తు నిర్వహణ అధికారులు, అటవీశాఖ, ఇంధన, నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**NSD**

**HC KEJRIWAL BAIL**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంతో సంబంధం ఉన్న అవినీతి కేసులో సీబీఐ అరెస్టును సవాలు చేస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు నిన్న కొట్టివేసింది. తనను మధ్యంతర బెయిల్‌పై విడుదల చేయాలని కోరుతూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణతో కూడిన ధర్మాసనం ముఖ్యమంత్రి  కేజ్రీవాల్‌కు సూచించింది. అంతకుముందు జులై 29న, సీబీఐ తరఫు న్యాయవాది వాదనలు విన్న తర్వాత ఆప్ నేత కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తమ ఉత్తర్వులను రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే.

**NSD**

**NCW-DIGITAL SHAKTI CENTER**

మహిళలపై సైబర్ నేరాలను అరికట్టేందుకు జాతీయ మహిళా కమిషన్ డిజిటల్ శక్తి కేంద్రాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించింది.  ఈ కేంద్రం ప్రత్యేకించి సైబర్ నేరాల గురించి అవగాహన

పెంచే లక్ష్యంతో పని చేస్తుంది. ఈ కేంద్రం ఫిర్యాదులను నమోదు చేయడానికి, పరిష్కరించటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. 2018లో ప్రారంభించిన డిజిటల్ శక్తి ప్రచారాన్ని విజయవంతం చేయడం ద్వారా సైబర్ నేరాల ఫిర్యాదులను సకాలంలో, సమర్ధవంతంగా పరిష్కరించేందుకు కేంద్రం - నిపుణుల సలహాలు అందిస్తుంది. డిజిటల్ శక్తి సమాచారం లక్షలాది మంది మహిళలకు చేరిందని జాతీయ మహిళా కమీషన్ - NCW తెలిపింది. సైబర్ పీస్ ఫౌండేషన్ సహకారంతో - డిజిటల్ శక్తి కేంద్రాన్ని జాతీయ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ రేఖా శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేఖాశర్మ మాట్లాడుతూ - భారతదేశంలో సైబర్ నేరాల కేసులు పెరిగాయని, 2021లో 52 వేల 974 ఉండగా , 2022 నాటికి 65 వేల 893కి పెరిగాయని చెప్పారు.

**NSD**

**IAF- TARANG SHAKTI**

India will host its first multinational air exercise 'Tarang Shakti 2024' from today in Sular, Tamilnadu. In the exercise, nearly 30 countries will participate, and out of 30, ten countries will join the exercise with their fighter aircraft. The exercise is being conducted in two phases, which aims to showcase India's defense prowess and provide a platform for participating militaries to foster interoperability.

Talking to reporters in New Delhi, Vice Chief of the Air Staff, Air Marshal A P Singh informed that the first phase is to be held in Sular, Tamilnadu from today to 14th August, and the second phase in Jodhpur, Rajasthan from 29th August to 14th September. He added that 10 countries including Australia, Bangladesh, France, Germany, Greece, Spain, United Arab Emirates, United Kingdom, USA, and Singapore will join the exercise with their aircraft and 18 countries will attend as observers.

Air Marshal A P Singh further informed that India will showcase its Indigenous-made fighter aircraft and equipment. He said that India's fighter aircraft including Tejas, Rafale, Mirage 2000, Jaguar, MIG 29 aircraft, and more will take part in the exercise. Our correspondent reports that during the exercise, Flying and Ground training,

Defence Exposition and Cultural Exchange programs will also be conducted. The Defence personnel from participating countries will also visit India's tech companies. India had invited over 50 countries to take part in the exercise.

**KARNATAKA-CM**

Karnataka Chief Minister Siddaramaiah has assured 1.2 lakh rupees compensation along with houses for the victims of rain and flood. Speaking to media persons in the flood affected Belgavi today, he said those losing houses to rain will be given new houses along with the compensation. This he said will help people to relocate to safer locations away from areas prone to flood and other natural calamities. He said that all the steps are taken to repair roads and bridges and electric poles and transformers are rectified. The Chief Minister said that the forecast says that rains will continue in the Northern part of the state bordering Maharashtra for this week. Hence the revenue department, disaster management authorities, forest department,energy and irrigation department officials have been asked to be on alert.

**BANGLADESH SITUATION**

Bangladesh President Mohammed Shahabuddin has said that an interim government will be formed after dissolving the parliament. He said this during a meeting with the leaders of various political parties and civil society representatives at Bangabhaban in Dhaka in the presence of the chief of three forces. President said, army will also take measures to normalise the prevailing anarchic situation. The meeting also decided to release Bangladesh Nationalist Party Chairperson and former Prime Minister Khaleda Zia, who is under house arrest after being convicted in several cases. President Shahabuddin also ordered the release of all students arrested during the ongoing protests. Prime Minister Sheikh Hasina resigned and left the country in a military aircraft yesterday. Army stepped in to fill the power vacuum. Inter-Services Public Relations (ISPR) - the army's media wing - said that Army Chief Wakar-Uz-Zaman will meet with the representatives of the students and teachers very soon. Gen Zaman said all government and semi-government offices, private offices, factories and all educational

institutions including schools, colleges, madrasas and universities will open today.

**HC KEJRIWAL BAIL**

The Delhi High Court today dismissed a plea filed by Chief Minister Arvind Kejriwal challenging his arrest by the CBI in the corruption case linked to the alleged liquor policy scam. A bench of Justice Neena Bansal Krishna asked CM Kejriwal to approach the trial court with his plea seeking release on interim bail. Earlier on July 29, the high court had reserved the order on the AAP leader’s bail plea after hearing arguments of the counsel for Kejriwal and CBI.

**KARNATAKA-CM**

Karnataka Chief Minister Siddaramaiah has assured 1.2 lakh rupees compensation along with houses for the victims of rain and flood. Speaking to media persons in the flood affected Belgavi today, he said those losing houses to rain will be given new houses along with the compensation. This he said will help people to relocate to safer locations away from areas prone to flood and other natural calamities. He said that all the steps are taken to repair roads and bridges and electric poles and transformers are rectified. The Chief Minister said that the forecast says that rains will continue in the Northern part of the state bordering Maharashtra for this week. Hence the revenue department, disaster management authorities, forest department,energy and irrigation department officials have been asked to be on alert. <<<>>>

**INDIA BANGLADESH**

Air India has cancelled the scheduled operation of its flights to and from Dhaka with immediate effect. In a statement, Air India said it is continuously monitoring the situation and is extending support to passengers with confirmed bookings for travel to and from Dhaka with a one-time waiver on rescheduling and cancellation charges. Passengers can call Air India's 24/7 Contact Centre at 011-69329333 / 011-69329999 fro more information. In view of the emerging situation in Bangladesh, Border Security

Force, BSF, today said situation on Indo-Bangladesh border is normal as of now. Official sources in BSF said that Director General of BSF is already present in the Eastern Command. Sources said the situation on the Indo-Bangladesh Border is closely being monitored to deal with any unforeseen condition and troops are alert about the recent developments.

**REV. PREZ - FIJI**

President Droupadi Murmu will hold bilateral meetings with Fijian President Ratu Wiliame Maivalili Katonivere and Prime Minister Sitiveni Rabuka in capital Suva today. During her two-day stay in Fiji, President Murmu will also address the Fijian Parliament and hold a community reception with Indian diaspora to strengthen the historic ties between the two countries. She arrived in Suva, capital city of Fiji, last night. She was received by Prime Minister Sitiveni Rabuka. President Murmu was accorded the Ceremonial Guard of Honour by the Fiji Military Force. She later inspected the guard of honour. More from our correspondent:

**(V/C - SRI SAI)**

***The President will hold a bilateral meeting with President of Fiji, William Kantonivere and later address the Fijian Parliament at 11 am. In the afternoon, President Murmu will hold a bilateral meeting with Prime Minister of Fiji, Sitiveni Rabuka and will be present at the formal handing over of the Project documents of the 100 bed super-speciality hospital in Fiji and High Commission of India chancery and cultural centre complex in Suva. In the evening the President will hold a community reception with Indian diaspora and later garland the bust of Mahatma Gandhi at the Mahatma Gandhi high school in Suva. Sri Sai for Akashvani News from Fiji."***

Following her visit to Fiji, President Murmu will travel to New Zealand from August 7 to 9 at the invitation of Governor General Cindy Kiro. Her agenda in New Zealand includes bilateral meetings with Kiro and Prime Minister Christopher Luxon, as well as addressing an education conference and interacting with the Indian community. The final leg of her tour will take President Murmu to Timor-Leste on August 10,

marking another first as the inaugural head-of-state visit from India to the country. She is set to meet with Timor-Leste's President Jose Ramos-Horta and Prime Minister Xanana Gusmao. This tri-nation tour is seen as a strong reflection of India's Act East Policy, first announced by Prime Minister Narendra Modi a decade ago at the 9th East Asia Summit. The visits are expected to strengthen India's diplomatic and economic ties in the region, emphasizing the country's commitment to fostering relationships with Pacific and Southeast Asian nations.

**ASSAM-FLOODS**

In Assam, normal life was severally affected in Guwahati yesterday evening due to flash floods caused by heavy rain. Massive water logging has been reported at several areas in Guwahati. Vehicular movement was badly affected due to water logging. People had to wait for hours to reach home due to massive traffic jam. In view of the flash floods, all educational institutes including colleges and coaching centres will remain closed today within the Guwahati Municipal Corporation area.

**NCW-DIGITAL SHAKTI CENTER**

The National Commission for Women has inaugurated the Digital Shakti center to combat cyber crimes against women in New Delhi today. The center is a dedicated facility that aims at raising awareness about cyber crimes. It will provide essential technical support for registering and addressing complaints. The commission emphasised that with the alarming rise in cyber-crimes such as identity theft, cyber stalking, and sexual exploitation, this initiative is crucial in empowering women to navigate and protect themselves in the digital world. It said that building on the success of its Digital Shakti campaign, which was launched in 2018, the center will offer expert guidance to ensure timely and effective resolution of cyber crime complaints. The NCW added that the Digital Shakti campaign has reached millions of women, equipping them with the knowledge and tools to safeguard their digital spaces. The Digital Shakti Center was inaugurated by the National Commission for Women (NCW) Chairperson Ms.

Rekha Sharma in collaboration with Cyber Peace Foundation. Addressing the gathering Ms Sharma noted that there has been a surge in cyber crime cases in India, rising from 52,974 in 2021 to 65,893 in 2022. She said that the NCW has also observed an increase in complaints related to cyber crimes against women.